# మటన్ బదులు చికెన్‌తో సరి..

- వ్యాయామ ఆశ్రమ పాఠశాలల్లో అసలు మటన్ బంద్
- టెండర్‌కు మటన్ రేట్లకు సరిపోవడం లేదంటూ వింత సమాధానాలు..
- కొరవడిన ఏటిడీఓ పర్యవేక్షణ
- ఏటిడీఓ,హెచ్‌ఎం ఇద్దరూ పాత్రధారులేనా ?
- స్పోర్ట్స్ అధికారి సూత్రధారేనా ?

భద్రాచలం, సెప్టెంబర్24(కెరటం ప్రతినిధి)

**ఆశ్రమ పాఠశాలల్లో సిబ్బంది నిర్లక్ష్యం రోజురోజుకూ శృతిమించి పోతోంది. పీఓ ప్రతీక్ జైన్ ఇచ్చిన విద్యార్థి సంఘాలు, మీడియా లోనికి రాకూడదన్న సర్క్యులర్‌ను ఆసరాగా చేసుకుని పాఠశాల గేట్లకు తాళాలు వేసి మరీ లోపల ఏం జరుగుతోందో తెలియకుండా అంతా కానిచ్చేస్తున్నారు. విద్యార్థులకు**

## మటన్ పెడుతున్నట్లు బిల్లులు క్లెయిమ్..?

**సరైన పౌష్టికాహారం అందించడంలోనూ ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ.. నచ్చింది పెడుతూ.. ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా కాసులు దండుకుంటున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఇక పూర్తి వివరాల్లోకి వెళ్తే..**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో రెండు వ్యాయామ ఆశ్రమ పాఠశాలలు ఉన్నాయి. ఒకటి బాలికల కోసం కాచనపల్లిలో, రెండోది బాలుర కోసం కిన్నెరసానిలో ఏర్పాటు చేశారు. కాచనపల్లి వ్యాయామ ఆశ్రమ పాఠశాలలో పిల్లలకు మెనూ ప్రకారం రెగ్యులర్‌గా భోజనం అందించండం లేదన్న వార్తలు వినవస్తున్నాయి. వ్యాయామ విద్యార్థులకు ప్రతీ వారం మటన్ పెట్టాల్సి ఉండగా రెండు సంవత్సరాలుగా ప్రధానోపాధ్యాయురాలు భూక్యా శారద భాధ్యతలు తీసుకున్న నాటి నుండి విద్యార్థులకు మటన్ అందించడం లేదని సమాచారం. కానీ విద్యార్థులకు మటన్ పెడుతున్నట్లు ఏటిడీఓ, హెచ్‌ఎం ఇద్దరూ కలిసి బిల్స్ క్లెయిమ్ చేస్తున్నారని వినికిడి. మటన్ ఎందుకు పెట్టడం లేదు అని హెచ్‌ఎంను అడిగితే టెండర్‌లో కేవలం రూ.400 మాత్రమే ఉంది.. మటన్ రేట్లు మార్కెట్‌లో రూ.800 వరకు ఉంది కాబట్టి మటన్ పెట్టడం లేదని.. చికెన్ మాత్రమే పెడుతున్నామని సమాధానం ఇవ్వడం ఆశ్చర్యాన్ని కలిగించక మానదు.

వ్యాయామ ఆశ్రమ పాఠశాలల్లో ఆటల్లో రాణించేందుకు విద్యార్థులు మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉండేందుకు మంచి పౌష్టికాహారం అందించాలన్న లక్ష్యంతో ఐటీడీఏ అందిస్తున్న మెనూ రెగ్యులర్‌గా విద్యార్థులకు అందించడం లేదు. క్రింది స్థాయి అధికారులు మెనూ అమలు పట్ల కనీస పర్యవేక్షణ లేకుండాపోయింది. ఏటిడీఓలకు కమీషన్లు అప్పజెప్పి మిగిలినదందా నువ్వింత, నేనింత అన్న చందంగా దోచేసుకుంటున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. దాదాపు రెండేండ్ల నుంచి మటన్‌కి బదులు చికెన్ పెడుతున్నా ఏటిడీఓ స్థాయి అధికారి కూడా తనకేమీ తెలియనట్లు మాట్లాడడం విస్తుపోయేలా ఉంది. మారుమూల గిరిజన ప్రాంతాల్లో చదువుకునే విద్యార్థులు భవిష్యత్తులో అన్ని క్రీడల్లో రాణించాలన్న లక్ష్యంతో ఏర్పాటు చేసిన ప్రభుత్వం లక్ష్యాలు నీరుగారిపోతున్నాయి. పిల్లల తల్లిదండ్రులు అడిగితే, మీరేమైనా తెచ్చి పెట్టారా ఇక్కడ? అని హెచ్‌ఎం అనడం విద్యార్థుల తల్లిదండ్రుల కండ్లు చెమ్మగిల్లుతున్నాయి. క్రింది స్థాయి అధికారులే ఐటీడీఏ లక్ష్యాలకు గండికొడుతున్నారనడంలో ఎటువంటి సందేహాలు లేవు. ఐటీడీఏ లక్ష్యాలు నెరవేరాలంటే క్రింది స్థాయి అధికారులు నిబద్ధతతో పని చేయవలసిన అవసరం ఉంది కానీ ఇదేమీ జరగడం లేదు.

### విచారణ చేపడతాం...

నెలలో రెండు వారాలు విద్యార్థులకు మటన్ పెట్టాలి. కానీ మటన్ పెట్టకుండా చికెన్ పెడుతున్నారన్న సమాచారం మాకు తెలియదు. నిబంధనల ప్రకారం మటన్ పెట్టాలి. లేనిపక్షంలో తగిన చర్యలు తీసుకుంటాం. కాచనపల్లి ఆశ్రమ పాఠశాలను సందర్శించి పూర్తి వివరాలు తెలుసుకుంటాం. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే మాత్రం చర్యలు తీసుకుంటాం.

**రూపాదేవి, ఏటిడివో**

### పీఓ సర్క్యులర్‌కు చట్టబద్ధత లేదు

గతంలోనూ వ్యాయామ ఆశ్రమ పాఠశాలల్లో మెనూ ప్రకారం అందించాల్సిన మటన్ పెట్టడం లేదని అధికారుల దృష్టికి తీసుకెళ్ళాం. అయినప్పటికీ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. తక్షణమే పిఒ స్పందించి తగు చర్యలు తీసుకోవాలి. విద్యార్థి సంఘాలు, మీడియా లోనికి రాకూడదు అన్న ఆదేశాలతో కూడిన పిఒ సర్కులర్‌కు చట్టబద్ధత లేదు. ఇటువంటి ఆదేశాలు గతంలో పనిచేసిన పివోలు కూడా ఇచ్చారు. విద్యార్థి సంఘాలను లోనికి రానివ్వకుండా నిషేధించడం అంటే ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమే. చట్టబద్ధతలేని పిఓ ఆదేశాలపై న్యాయస్థానానికి వెళ్తాం. కాచనపల్లి విద్యార్థులకు మటన్‌తో కూడిన భోజనం అందించాలి. లేనిపక్షంలో దశల వారిగా విద్యార్థులకు న్యాయం జరిగే వరకు పోరాడుతాం. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులపై కూడా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తాం.

**ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బి.వీరభద్రం**

# ఎంత చల్లని మనసో..

- 100మందికి ఒక్కొక్కరికి 25 కిలోల రైస్ పాకెట్స్ పంపిణీ
- ఆభాగ్యులకు అండగా.. నెలకు సరిపడా బియ్యం అందజేత
- కొల్లు పద్మకు కృతజ్ఞతలు తెలిపిన నిరుపేదలు

## కొల్లు పద్మ కుటుంబం ఔదార్యం




కొత్తగూడెం, సెప్టెంబర్24(కెరటం ప్రతినిధి)

ఎంపీటీసీల సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అద్యక్షురాలు, శ్రీనగర్ సీనియర్ ఎంపీటీసి కొల్లు పద్మ దంపతుల ఆధ్వర్యంలో నవరాత్రులు వరసిద్ది వినాయకుడి పూజలు విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. అందులో బాగంగా ఏడో రోజు ఎవరూ ఊహించని విధంగా సుమారు 100 మందికి ఒక్కొక్కరికి 25 కిలోల రైస్ పాకెట్స్ పంపిణీ చేసి నిరుపేదల కుటుంబాల్లో వెలుగులు నింపారు. వారికి నెలకు సరిపడా బియ్యం అందజేసి వారి కుటుంబాల్లోనూ పండుగ వెలుగులు నింపారు కొల్లు పద్మ దంపతులు. ఈ సందర్భంగా పలువురు నిరుపేదలు మాట్లాడుతూ కొల్లు పద్మ ఎంపీటీసీ ఎప్పుడూ పదిమందికి ఏదో ఒక సహాయం చేయాలనే ఆలోచనతో ఎలా ఉంటారో తల్లి ఏమో కరోనా లాక్ డౌన్ టైంలో మూడు నెలల పాటు పారిశుద్ధ్య కార్మికులకు, వలస కూలీలకు అడిగిన వారికి లేదనకుండా భోజనం పాకెట్స్ పంపిణీ చేసిన ఘనత కొల్లు పద్మకు దక్కిందన్నారు. తల్లికి తగ్గ తనయులుగా తామేమీ తీసిపోమని వారి కుమారులు కూడా అదే బాటలో నడుస్తున్నారని కొనియాడారు. అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న అని అంటారు ఒక్క పూట అన్నం పెడితేనే అలా అంటారు కానీ నెల రోజులకు సరిపోయే విధంగా ఒక్కొక్కరికి 25 కిలోల బియ్యం అవి కూడా మామూలు బియ్యం కాదు వారు ఏవైతే తింటారో అవే సన్న బియ్యం సుమారు 100 మంది వితంతువులకు ఇస్తున్న కొల్లు వారు ఇంతమంది కుటుంబంతో కలిసి నెలరోజుల పాటు కడుపునిండా తినే విదంగా ఏర్పాటు చేసిన కొల్లు పద్మ దంపతుల కుమారులు కొల్లు సంపత్ కుమార్, సంతోష్ కుమార్ ఇదే కాదు తల్లి ఎవరికి ఏ సహాయం చేద్దాం అని అన్నా ఎనుకాడకుండా సహాయం చేయడానికి ముందుంటారు అందుకు తగ్గట్టుగానే మేము సైతం అంటూ కోడళ్ళు పావని నాగమణి కూడా సహాయం చేసే వారే కావడం విశేషం వారికి తల్లి కడుపు చల్లగా మీరు నిండు నూరేళ్ళు పిల్లా పాపలతో సిరిసంపదలతో సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో పచ్చగా ఉండాలని మిమ్మల్ని ఆ దేవుళ్ళు చల్లగా చూస్తారని మీరుచేసే పుణ్యాలే మీకు శ్రీరామ రక్ష అని మీ గురించి ఎంత చెప్పినా తక్కువే అని ఆనందోత్సాహాలతో ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లక్ష్మిదేవిపల్లి మండలం బీఆర్ఎస్ పార్టీ అద్యక్షులు కొట్టి వెంకటేశ్వరరావు విచ్చేసి అభినందనలు తెలిపారు. ఎంపీటీసీలు స్వాతి, మూర్తి, బాబూరావు, కుమారి ,లావణ్య, పద్మ ,రేణుక, నీరజ, జ్యోతి, శైలజా, నాగమణి, వసంత, హంపీ, సోనాక్షి, విజయలక్ష్మి, పద్మ, మాధురి, శిరీష ,శషి, పుష్ప ,మణి,రాంబాయి మల్లమ్మ, పద్మ,సురేష్,దుర్గేష్, అనిల్, శ్రీను, మహేష్, రఘు,మదు, చందు, నరేష్ , రాంబాబు, గౌస్, చంద్రమోహన్,శేషు, యూసఫ్, యాకూబ్, కోటి, తదితరులు పాల్గొన్నారు.